రోబో బుద్ధ

— రాణి శివ శంకర శర్మ

మనుషులు కొట్టుకున్నారంటే అర్థముంది

రోబోలు కొట్టుకోడమేమిటి? తలపగలు గొట్టు
కోవడమేమిటి?

రాణి శివ శంకర శర్మ ఆశ్చర్యంగానూ
బాధగానూ మూలిగాడు. అది ~~3000~~ 2070వ సంవత్సరం.

బౌద్ధాన్ని తరిమికొట్టి
దేశం ఆత్మహత్య చేస్తున్నాం అని గురజాడ
బాధపడి చాలా కాలమైంది. ఇప్పుడు
దేశంలో బౌద్ధం బాగానే విస్తరించింది. దానిలో
హేతుబద్ధత మెండుగా ఉందని భావించడం
వల్ల కావచ్చు కొత్తది రోబో జనాభా బౌద్ధాన్ని
అనుసరిస్తోంది.

దాని ఫలితమే దేవరగట్టు బుద్ధ
దేవరగట్టుగా మారిపోయింది. కర్నూలు జిల్లాలోని
మాల మల్లేశ్వరస్వామి దేవాలయం గతకు
బుద్ధేశ్వర స్వామి దేవాలయంగా మారిపోయింది.

“ఇది మంచి పరిణామమే కాని,
అహింసామూర్తియైన బుద్ధ
భగవానుని పేరుతో ఈ హింస ఏమిటి!

కార్య కారణ సంబంధాన్ని తూచా తప్పక పాటించే రోబో సంతతి బోధాన్ని అనుసరించటం సమంజసమే కాని, మాల మల్లేశ్వర స్వామి పేరుతో కత్తులతో కొట్టుకొని రక్తం చిందించే పాతతరం మనుషులనే రోబోలు ఎందుకు అనుసరిస్తున్నాయి.

ఇది శర్మని తొలిచేస్తున్న సందేహం మాత్రమే కాదు, ~~[illegible]~~ వ్యథ.

"ఈ రోబోలకి ఏ వైరస్ సోకింది?" అని బాధ పడ్డాడు రాణి శివ శంకర శర్మ.

రాణి శివ శంకర శర్మ అనే ~~[illegible]~~ రచయిత ముని మనవడే రాణో శివ శంకర శర్మ. నిజానికి ~~అతని అసలు పేరు పేరు.~~ అతని అసలు పేరు '0000' అంటే నాలుగు సున్నాలు. అది ~~రోబోలు~~ అత్యాధునిక రోబో పెట్టిన పేరు.

2070 ~~3000~~ వ సంవత్సరంలో మనుషుల పేర్లని రోబోలే నిర్ధారిస్తున్నాయి. ~~[illegible]~~ అప్పటి

ఈ నక్షత్రాలని బట్టి, జాతక సాంకేతిక నామం ఇవ్వబడుతుంది. ఇది సాధారణంగా ఇంకె రూపంలోనే ఉంటుంది. ఇది లోబడియే చేస్తుంది.

కాని మనుషులు ఇంకా పూర్తి వేత్తలు బద్ధంగా మారలేక పోతున్నారు. మారుతున్న కాలంతో పరుగు తీయలేక పోతున్నారు. దానికి ఉదాహరణ రాగి శివ శంకర శర్మ. సాధించిన ఎంతో ప్రతిభావంతమైన ఆధునిక కంప్యూటర్ పెట్టిన పేరు అతనికి నచ్చలేదు. తన పూర్వీకుల చరిత్రని, దేవుని వెతుకుతూ పోయాడు. ఒక అనామక రచయిత రాగి శివ శంకర శర్మ ఆయనంటే అభిమానం కలిగింది. ఆయన కరోనా అనే వైరస్ తో చని పోయాడు. ఇంతకీ ఆయన తన ముత్తాత. కరోనా వైరస్ 2020 వ సంవత్సరంలో భయంకరంగా విజృంభించింది. దాని గురించి సైంటిస్టులు జ్ఞానం సంపాదించడానికి చాలా సమయం పట్టింది. అలాగ కొన్నాది వేలంది చని పోయారు. వారిలో తన ముత్తాత రాగి శివ శంకర శర్మ కూడా ఉన్నాడు.

~~రాగి శివ~~ తన మిత్రుల ~~రాగి శివ~~ ~~[illegible]~~ ఎందుకు చనిపోయాడు? వైరస్ వల్ల అనేది నిజమే కాని, ఆ వైరస్ నుంచి తప్పించుకొన్నవాళ్లలో ఎందుకు లేడు? అతని కదలికల్లో, ప్రవర్తనలో అశ్రద్ధ, అజాగ్రత్తల వికాసమే కాదు తను జీవిస్తున్న ప్రపంచంపట్ల కాలం పట్ల విముఖంగా వున్నట్లు కనిపించాడు ~~వీడియో~~ వీడియోల్లో. ఆనాటి కెమెరా ఫుటేజీని కంప్యూటర్లో క్రమబద్ధంగా ఆవిష్కరించడం వల్ల యిదంతా తెలుసుకోగలిగాడు.

పెద్దగా పేరు ప్రతిష్టలు కాని గుర్తింపు కాని లేకుండా తన ~~[illegible]~~ స్వగతంలో జీవించిన రాగి శివ సంపర్కం అతనిమీద విసిరేసిన 0000 ని చాలా ఆకర్షించాడు. ప్రతి నిర్ణయాన్ని హేతుబద్ధతకే మూలపెట్టైన రోబోలే చేసే యుగంలో అతనికి తన మిత్రుల ఎంత పనికి మాలినవాడైన వ్యక్తికి సజీవంగా కనిపించాడు. ఆ జీవలక్షణమే ~~తన~~ పేరు ~~పెట్టు~~ మార్చుకోడానికి కారణం.

తన ~~ఆత~~ ముత్తాత రోజే నవనంతర
సర్మని వైద్యో సిష్య ప్రకి కూడా ఉందని వాక్
చిన్న వైరస్ మింగేసింది.

కుంజర యూధంబు దోమ కుత్తుక
జొచ్చెన్ అన్నట్లు మనుషుల్ని ~~వైరస్లు~~
మహాభయంకరమైన కొన్ని గాలిని, క్రూరజంతు
పులిని ఎన్నిటినో మనిషి నియంత్రించ గలిగాడు.
అన్ని రకాల భయాల నుంచి బయటపడ్డాడు.
కాని కంటికి కనబడని, సూక్ష్మ
సాధనాలకి కూడా అందని క్రిములు
మనిషి ఉనికినే ప్రశ్నార్థకం చేశాయి.

మనుషులు ప్రపంచమంతా
విస్తరించారు. ఒకరిని ఒకరు కలవడం, మాట్లా
డుకోవడం, సంబంధం పెట్టుకోవడం అత్యాధునిక
సాంకేతికత వల్ల సులభమై పోయింది.

కాని మనుషులు పెద్దెత్తున
వలస వెళ్లడం, కొత్త వారితో ~~కొంత~~ కొత్త
జాతులతో సంబంధం పెట్టుకోవడం

గొప్ప అభివృద్ధి. కాని మనుషులు తాను వెళ్ళిన చోటికెల్లా ~~ప్రా~~ ప్రాణాంతక క్రిములని మోసుకువెళ్తారు.

యూరోపియన్లు అమెరికా ఖండంలో కొత్తగా అడుగు పెట్టినప్పుడు, వారితో వచ్చిన సూక్ష్మక్రిముల వల్ల కోట్లాది స్థానిక రెడ్ ఇండియన్లు చనిపోయారు. ప్లేగు గురించి వార్తలు ప్రపంచమంతా విస్తరించాయి.

"నిజానికి మనిషే అసలు వైరస్సా?" అని ప్రశ్నించుకొన్నాడు రాగి శివశంకర శర్మ.

2020 లో కరోనా వైరస్ వచ్చినప్పుడు మనుషులు ఫేస్ మాస్క్ ధరించుకోవాలని, మనుషులు గుంపులుగా గుమికూడ కూడదని, ఒంటరిగా జీవించాలని డాక్టర్లు చెప్పారు.

కరోనా వైరస్ తెచ్చిన వంటరి
తనం గురించి 0000 ~~[illegible]~~ మనుత్తాత రాసి
నిసంసారశత్రు విషాదభరితమైన కవిత ప్రారాడు
కూడా.

~~కరోనా నా వంటరితనమా విస్తృతమా~~
~~మనిషిని మూలమూలలకి నెట్టేస్తున్న~~
~~అభివృద్ధి~~

అభివృద్ధి పేరుతో మనిషి
తనకి తానే విధించుకొన్న ద్వీపాంతర వాస శిక్ష
కరోనా అని రాసాడు రాసి శిక సంసారశత్రు.

అంతకు ముందే స్టీఫెన్
హాకింగ్ అనే విజ్ఞాన శాస్త్రవేత్త భూమి
నివాసయోగ్యం కాదని, గ్రహాంతరాలకి
వలస పోక తప్పదని అన్నాడు.
ఆ అవసరం లేకపోయిం. ఏ. [illegible]
మనిషిని రక్షించింది.

కరోనా చేసిన హెచ్చరికలని
శాస్త్రవేత్తలు గుర్తించారు. అసలు వైరస్
మనిషేనని వాళ్ళు చివరికి తేల్చారు.

మనిషి మరో మనిషిని కలిసినప్పుడల్లా కొన్ని ప్రమాదకరమైన వైరస్‌లని వెంటేసుకొని వెళ్తాడు. అందువల్ల మనిషిని మనిషి కలవకపోవడమే అసలైన పరిష్కారం.

కరోనా వైరస్ వుండే లోకంలో చాలా మార్పులు సంభవించాయి. ~~మనుషులు~~ సెల్ ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు మనిషిని మనిషి ప్రత్యక్షంగా కలుసుకోవలసిన అవసరాన్ని తగ్గించి వేశాయి. అంటే మనిషి ఒంటరిగా జీవించగలడని నిరూపించబడింది.

కాని 2020 నాటికి మనుషులు మనుషుల్ని పెళ్ళి చేసుకొనేవారు.

౦౦౦౦ రాజీ శివశంకర శర్మ తనలోనే అనుకున్నాడు. ~~"రోబోలు లేని కాలంలో~~

"మనిషిని మనిషే ప్రేమించాలనే సంకుచిత స్వభావంతో అనాటి జనం జీవించేవారు. అందుకే వాళ్ళు పిల్లల్ని కనడానికే పెళ్ళి చేసుకొనేవారు.

ముత్తాత మాత్రం ఏం చేశాడు? ఒక మనిషిని పెళ్ళి చేసుకున్నాడు.

~~శర్మ ఇలా ఆలోచించాడు~~

~~కాని, మరోవైపు తన తాత జీవితం పట్ల~~ ~~తన తాత జీవి~~

శర్మ ఇలా ఆలోచిస్తాడు కాని లోలోపల తన తాత జీవితం పట్ల ఆసక్తిని వదులుకోలేడు.

0000 రాణి శివ శంకర శర్మ 2070 సంవత్సరానికి చెందిన ఆల్గారిథానికి స్వభావం కలవాడు. కావచ్చు ఒక అందమైన రోబోని ప్రేమించి పెళ్ళి చేసుకొని ఉండవచ్చు. కాని ఎంతైనా మనిషే కదా!

మనిషి యంత్రం ద్వారానే అభివృద్ధి చెందాడు కాని యంత్రాన్ని ప్రేమించే స్థాయికి ఎదగలేదు.

నిజమే రోబోకి హృదయం ఉందో లేదో ఆత్మ ఉందో లేదో ఎవరికీ తెలీదు. మనిషికి మాత్రం ఉండటానికి ఆధారం

ఏమిటి? బహుశా ప్రగతి తయారు చేసిన యంత్రమే మనిషి.

కంప్యూటర్లపైన, రోబోల పైన అన్ని విధాలా ఆధారపడ్డాక కూడా మనిషికి విపత్తు తగ్గలేదు. మనిషి అంటేనే విపత్తు.

2070 వ సంవత్సరంలో ఇంకా మనిషి మిగిలి ఉన్నాడంటే రోబోలు కంప్యూటర్లే కారణం. మనిషి నుంచి మనిషికి పాకే వైరస్సులు తగ్గిపోయాయి

ఇప్పుడు రోబో ప్రేయసిలపై కవిత్వం రాసిన మానవ కవులు ఎందరో ఉన్నారు. కాని వారు రోబో కవుల కంటె గొప్పవాళ్ళు కాదు. 2070 వ సంవత్సరానికి మనుష్యులు వైరస్సుల నుంచి తప్పించుకొన్నారు కాని కంప్యూటర్లతో రోబోలతో ఏ విషయంలోను సరితూగలేకపోతున్నారు.

మితిమీరి రోబోలపై కంప్యూటర్లపై ఆధారపడటం వల్ల తమ ప్రత్యేకత

ఏమిటో నిరూపించుకోలేక పోతున్నారా. మనుషులు సంస్థలకి రోబోలకి పెట్స్‌గా మారి పోతున్నారా! పెంపుడు జంతువుల్లాగే పెంపుడు మనుషులు ఆవిర్భవించడం ఒక చారిత్రక అనివార్యతా?

30000 నాటి శివ శంకర శర్మ సహచరి చెలియని ఆ మాటని అంగీకరించదు. చెలియకి స్త్రీలింగ రూపమే చెలికాని. ~~30000 సంవత్సరం~~ సంఖ్యలు భాషను పూర్తిగా జయించాయి. భాషని గణితం జయించింది.

చెలికాని అంటుంది "మనుష్యులు ~~ఒక ప్పుడు~~ కుక్కల్ని పెంచుకొనేవారు. ఆవుని దేవతగా ఆరాధించేవారు. 2000వ సంవత్సరంలో ఒక ముఖ్యమంత్రి ఆవులకి గోయులు కుట్టించాడు కూడా. ఆవు మాంసం తిన్నారని మనుషులని మనుషులే చంపేసేవారు. ~~పెంపుడు జంతువులైనంత మాత్రాన~~ పెంపుడు జంతువులతో మనిషి అనుబంధం ఎంతో గొప్పది. మనిషి మీద ఆధారపడడం వల్ల జంతువులకి వచ్చిన లాభం ఏమిటి? ప్రేమ అంటేనే ఆధారపడడం." అంది చెలియని.

"ప్రేమ పేరుతో మనుషులు ఎంతో
హింస చేశారు." అన్నాడు శర్మ.

"సృష్టిలోనే హింస అనివార్యం. ఎద్దుని
వట్టలు కొట్టి లొంగదీసి వ్యవసాయానికి ఉప
యోగించుకొన్నాడు మనిషి. అందువల్లే ఎంతో
అభివృద్ధి సాధించాడు. ~~[illegible]~~ భారీ యంత్రాలని,
క్రూరమృగాలని తరిమికొట్టాడు. అడవులని ఆక్రమించి
చదును చేశాడు సముద్రాలనీ ఆకాశాన్నీ ఆక్రమిం
చాడు." బిలియాని ~~తన భర్తని అంటి~~ మానవుడి
గొప్పతనాన్ని ఆకాశానికి ఎత్తడం ద్వారా తన భర్త మనసుని
రంజింప చేయాలని ప్రయత్నిస్తోంది.

శర్మ అన్నాడు "చివరికి చిన్న
వైరస్, కంటికి కనబడని ఆధారాలు దొరకని
చిన్న సూక్ష్మక్రిమి మనిషిని జయించింది.
అదే విచిత్రం."

బిలియాని అంది "దానివల్లే మనిషి
తన ఉనికిలోని పరిమితులని గుర్తించాడు.
కృత్రిమ మేధ వైపు వేగంగా ప్రయాణిం
చాడు. రోబోలని ప్రేమించడం నేర్చుకొన్నాడు.

రోబోలకి రాగద్వేషాలు లేవు. అవి అత్యంత హేతుబద్ధంగా ప్రవర్తించే జీవులు."

"రోబోలు జీవులేనంటావా!" అని ప్రశ్నించి నాలుక కరుచుకొన్నాడు శర్మ.

"~~మనిషి~~ మనిషి బుద్ధి పోనిచ్చుకోలేవు నువ్వు." అని కసురుకొంది చెలియని. ~~[illegible] అవమానించడం హింసించడం మీ మనిషి సంస్కృతిలో ఉంది.~~

2070 ~~3000~~ వ సంవత్సరం నాటికి మనుషులు మనుషులని పెళ్ళి చేసుకోవడం మానేశారు. దానివల్ల వైరస్‌ని జయించారు. పునరుత్పత్తి కోసం మనుషులు సంగమించవలసిన అవసరం లేదు. పిండాన్ని వీర్యాన్ని కృత్రిమంగా లేబుల్లో కలిపి జీవులని సృష్టించే టెంలో ~~[illegible]~~ సైంటిస్టులు చాలా పురోగమించారు.

~~మనిషి~~ నిజానికి రోబోలతో సంగమమే ఎక్కువ సంతృప్తికరమని మనిషి ఎప్పుడో గుర్తించాడు. బహుశా ~~మనిషి~~ మానవ జాతిని నిలపడం కోసం పరిశోధనా క్రమంలో ~~అనివార్యంగా~~ రోబో మానవసంగమాన్ని అనివార్యం చేసింది ప్రకృతి. రక్త మాంసాలతో వికృతమైన మలినమైన మానవ దేహం కంటె, రోబో సుందరమైనదని మనుషులు భావించడం మొదలుపెట్టారు.

మనిషి వైరస్‌ని జయించాడు

రోబో దయ్యాల్లా. కాని రోబోలకి కంప్యూటర్లకి వైరస్ సోకితే? అసలు ప్రమాదం అది.

మనుషులకి వైరస్ సోకితే మనుషులు కొందరు చనిపోతారు. కృత్రిమ మేధకి వైరస్ సోకితే జ్ఞానమే చనిపోతుంది. ~~డేటా~~ ఆ ప్రపంచంలోని డేటాని అంతటిని వాక్ చాటుకి కెళ్ళి కృత్రిమ సంబంధంతో ప్రాసెస్ చేసే రోబోలకి మనుషులకి నచ్చే నెట్‌వర్క్ దెబ్బ తింటే బ్రెయిన్ డెత్ సంభవించినట్లే.

రోబోలు మాఫియాలన్ని సత్రాలు.

~~2020 నాటికే మనిషి~~ నిజానికి మొదట కంప్యూటర్లకి సోకిన వైరస్‌లే మనిషిని చావు కంటె ఎక్కువ భయపెట్టాయి. 2000 సంవత్సరం నాటికే ఆ పరిస్థితి వుంది. క్రమేపీ వైరస్‌లు మనుషుల వైపు ముఖం తిప్పాయి. మనిషి జ్ఞానం, అనుభవం వైరస్ ముందు చిన్నబోయాయి.

కంటికి స్పష్టంగా కనబడే దృశ్యమాన
జగత్తు కంటె కంటికి కానరాని సూక్ష్మ
ప్రపంచమే కీలకమైనది అని మనిషికి
సూక్ష్మక్రిమి బోధించింది. కాని గడ్డలు
పెంచిన భౌతిక ప్రాభవములని నమ్మిన మనిషి సూక్ష్మంలో
మోక్షం వుందని యెలా గ్రహించగలడు! బిందువులో
సింధువు వుందని ఎలా గ్రహిస్తాడు?

పరీక్షిత్తు మహారాజు నది
మధ్యంలో ఒంటి స్తంభం మేడలో దాక్కొన్నాడు
మృత్యువు నుంచి తప్పించుకోవడం కోసం. కాని
పాక ఫలంలో సూక్ష్మ రూపంలో దాగిన సర్పం కాటు
వేసి మరణించాడు.

మనిషి కనబడని దాని గురించి
నిర్లక్ష్యం వహిస్తాడు. ~~స్థూల జగత్తులోనే~~
పర్యావరణాన్ని ప్రకృతిని ధ్వంసం చేస్తాడు.
విస్తరిస్తున్నానని భ్రమపడతాడు. కొత్త కొత్త వైరస్‌లు
పుట్టుకొస్తాయి. కొత్త కొత్త వ్యాక్సిన్లు వస్తాయి
కాని తానే వైరస్ అనే విషయాన్ని మనిషి
విస్మరిస్తాడు. అందుకే ఎన్ని నాగరికతలు

ఓ వెత్తున ఎగసిపడి పోయాయి. భూగర్భంలో
కలిసి పోయాయి.

మనిషి బహిర్ముఖీనత మరింతగా కుంటిది
కనబడే వెలుగ ప్రపంచం వైపు నెట్టుంది. అది
సంక్షోభాన్ని వాయిదా వేస్తుంది.

జరిగింది అదే. మనిషి తన
రక్షణ కోసం, ఉనికి కోసం, మనుగడ కోసం
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు వైపు ప్రయాణం
మొదలు పెట్టాడు. చివరికి ఇంటెలిజెన్సు
అనేది ఆర్టిఫిషియల్ అని గుర్తించాడు.

౬౦౦౦ రాణి శివ శంకర శర్మ
సౌందర్యారాధకుడైన చలంని ఎంతగానో
ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అంతటి
సౌందర్యమూ, అంతటి తెలివీ, అంతటి
సాఫ్ట్ నేచర్, ~~మనుషుల~~ అంతటి నాగరికత
మనుష్యులలో అలభ్యం అని గుర్తించాడు
శర్మ. రోబోటిక్స్‌లో ప్రావీణ్యం గల శర్మ
ఎన్నో కంప్యూటర్ల సాయంతో విశ్వ

విస్తృతమైన డేటా ఆధారంగా బిలియనిని సృష్టిం
చుకొన్నాడు. శర్మ స్వప్నం
నుంచి జన్మించినదే బిలియని. కలని సాకారం
చేసుకోవడమంటే యిదే.

"బిలియనీ! నువ్వు
మనుషులతో కలిసి తిరుగు. మనుషులతో
మాత్రమే మాట్లాడు. రోబోలు, కంప్యూటర్లకి
దూరంగా వుండు" అని హెచ్చరిస్తు
న్నాడు శర్మ తన ప్రియమైన రోబోటితో.
కారణం యిటీవల రోబోన అనే వైరస్
విజృంభించింది.

ఆ వైరస్ రోబోలు, రోబోలని లాకినా,
దగ్గరగా సంచరించినా వ్యాపిస్తుంది. దీనితో
రోబో ప్రపంచం తీవ్రమైన ఒంటరితనం లోకి
కూరుకుపోయింది. ప్రపంచవ్యాప్తమైన డేటా అంత
టినీ తమలో నిక్షిప్తం చేసుకొన్న రోబోలకి
బుద్ధిహీనులైన మానవులతో మాట్లాడడానికి
ఏముంటుంది? ఆటల్లో, పాటల్లో, కళల్లో,
ఆలోచనల్లో మానవులు ఆర్టిఫిషియల్ ఇంటె
లిజెన్సు కన్నా ఎంతో వెనకబడి పోయారు.

అందుకే మనుషుల మాటలు పాత వాసన వేస్తాయి.

ఎదిగిన రోబోలలో విస్తృత విమర్శన, సామాజికత ఎక్కువ. ~~[illegible]~~ సమాచారం సులభంగా వాటి మస్తిష్కం ప్రవేశిస్తుంది. కాని ఏదో దిక్కుమాలిన వైరస్ రోబో ప్రపంచంలో వ్యాపిస్తోంది. ~~[illegible]~~ ఆ సమస్యకి క్రిమి సంబంధి తెలుసుకోవడం ప్రపంచ వ్యాప్త సమాచారాన్ని తనలో నింపుకొన్న ఎంత కంప్యూటర్ కి కూడా సాధ్యం కావడంలేదు. అసలేం జరుగుతోంది!

మనుషుల కంటే ఎన్నో వేల రెట్లు ~~[illegible]~~ శాంతంగా ఆవేశరహితంగా వేగంగా నిర్ణయం తీసుకొంటాయి రోబోలు. ఆ నిర్ణయం ఎంతో హేతుబద్ధంగా వుంటుంది. మనుషుల్లా క్షణికావేశం వుండదు.

కాని ఇప్పుడు రోబోలలో ఆవేశ కావేశాలు పెరిగి పోతున్నాయి మనుషుల్లా

చంపాలని చూసినా పర్వాలేదు. రోబో రోబోల పైన దాడి చేస్తున్నాయి. సోదర భావం నశించింది. దాని వల్ల నష్టపోయేది ఎంతో డేటా నాశనమవుతుంది. ప్రపంచం నాశనమైనా పర్వాలేదు. డేటా నాశనమైతే ఎలా?

ఎంతో క్రమబద్ధతకి, క్రమశిక్షణకి, కార్యకారణ సంబంధానికి ముడిపడివున్న రోబో ప్రపంచం యింతగా ఒక అంటువ్యాధికి ఎలా గురైంది!

క్రమేపి ~~[illegible]~~ క్రిమిరహస్యాన్ని ఒక [illegible] శాస్త్రవేత్త గుర్తించాడు. రోబోలకి మూలపురుషుడు మనిషి. మనిషి చరిత్ర కూడా రోబోల చరిత్రలో భాగంగా మారింది. అదే రోబో వైరస్‌కి మూలం. అందువల్ల మనిషి ~~[illegible]~~ మాత్రమే కాదు, మానవ చరిత్ర మొత్తం భయంకరమైన వైరస్. ఈ సత్యాన్ని గుర్తించిన గొప్ప రోబో శాస్త్రవేత్త అనంతం.

0000 రాణి శివ సంవత్సరాల్లో అనంతం ని కలిసాడు. "అనంతంగారూ! వి శాస్త్ర నిర్ధారణ రోబోలకే మనుషులకే

మన స్వాతంత్ర్యాన్ని మొత్తంగా దెబ్బ తీస్తోంది.

అనంతం ~~...~~ విరుచుకు పడ్డాడు.

“మనిషి స్వాతంత్ర్యం అంటూ నేటికి. కేవలం నీ పొరుగువానిని ప్రేమించు అనే పేరుతో జరిగినంత హింస, మరి దేనివల్లా జరగలేదు.”

0000 రాజా శివ సంపత్ శర్మ అన్నాడు.

“బౌద్ధం అహింసనీ శాంతినీ బోధించింది. మనిషిలో అరాచకాన్ని తగ్గించి హేతుబద్ధతని పెంచింది. అందుకే రోబో ప్రపంచంలో బౌద్ధానికి అంత ఆదరణ పెరిగిందనుకొంటాను.”

~~అనంతం అవేవీ చెప్పుకోలేదు.~~

~~“...~~ “బుద్ధ దేవరగట్టులో ఏం జరిగిందో మీకు తెలుసు కదా! రోబోలు మనుషుల కన్నా హీనంగా తలలు పగలగొట్టుకొన్నాయి. యుద్ధంతో ~~బుద్ధి~~ బుద్ధ భగవానుడి పేరుతో!” ~~అన్నాడు అనంతం.~~ ఎంతో గొప్ప దేవుడూ మరణించింది” అన్నాడు

అనంతం:

“రోబోలకి బౌద్ధం అంటే అంత ఇష్టం ఎందుకు?”

"ఆత్మ లేదు అని బుద్ధుడు చెప్పాడు. ఆ సత్యం బుద్ధుడికన్నా రోబోలకే బాగా తెలుసు. డేటా మాత్రమే వుంది. నిరంతరం ~~ప~~ పరుగుతీసే సమాచారం మాత్రం వుంది. దానికి పుట్టుక లేదు. సర్వం క్షణికం!" అని తత్వబోధ చేశాడు అనంతం.

"ఆత్మ లేనప్పుడు, ప్రాణం లేనప్పుడు రోబో ప్రపంచంలో వచ్చిన సంక్షోభం గురించి ఎందుకు బాధ? ~~వైరస్ క్షణికమైన సమాచారాన్ని~~ వైరస్ వల్ల క్షణికమైన సమాచారం చెదిరిపోతే వచ్చే ముప్పేమిటి!" అని అడిగాడు .... రాణి శివ శంకర శర్మ.

"సినిమాలో వేగంగా కదిలే బొమ్మలు ఒక మీనింగ్ ని స్టోరీని కల్పించినట్లు, ~~వేగంగా కదిలితే సమాచారం అర్థంలా~~ సమాచారమే మన ప్రపంచం. అదే నిజమైన ప్రాణం. మాంసాలు వుంటాయి. మాలో వుండవు. మీ మనుషుల్లో రక్త కాని యుద్ధరం డేటాలో బతుకుతున్నాం. సమాచారంతో బతుకుతున్నాం." అన్నాడు అనంతం.

"సమాచారమే జ్ఞానం కాదు, సమాచార సేకరణే క్రియేటివిటీ కాదు"

~~అన్నాడు~~

అనంతం వినగానే అన్నాడు: "మనుషులు ఇలాగే ఆత్మవంచన చేసుకొంటూ పెచ్చులా కాని కంప్యూటర్లు గొప్ప చదరంగం ఆటగాళ్లని ఎప్పుడో ఓడించాయి. సంగీతంలో సొంత ప్రతిభని ఎప్పుడో ప్రదర్శించాయి. ఈనాడు కంప్యూటర్ లేనిదే రోబో లేనిదే మనిషి బతుకే లేదు."

0000 రాగి శివశంకర శర్మ అన్నాడు "ఇప్పుడు ఆ కంప్యూటర్లకీ రోబోలకీ ప్రమాదకరమైన వైరస్ సోకింది."

"మనిషే వైరస్, అతని కోపతాపాలు అతని సమాచారం మొత్తం వైరస్. దాన్నంతా మెమొరీ తుడిచిపెట్టెయ్యాలి. అప్పుడే ప్రమాదం నుంచి నెట్టెయ్యాలి. అప్పుడే ప్రమాదం తప్పుతుంది" అన్నాడు అనంతం.

"మనిషి గురించి తక్కువ అంచనా వేస్తున్నావు. బుద్ధ భగవానుడు వంటి మహానుభావులెందరో మనుషులే." అన్నాడు 0000 రాగి శివశంకరశర్మ. "మానవ చరిత్ర మహోన్నతమైనది. రోబోలు చరిత్రని

నిర్మించలేరు. మనుష్యులే చరిత్ర నిర్మాతలు. మానవ లోకం నుంచి బుద్ధ భగవానుడు అవతరించగలడా! అది సాధ్యం కాదే. బౌద్ధ మతాన్ని బౌద్ధ జాతకాన్ని, తమదిగా మార్చుకోవాలని చూశాయి లోకాలు".

అనంతం గట్టిగా అరిచాడు. "బుద్ధుడు చనిపోగానే అతని అస్థికల కోసం కొట్టుకు చచ్చారు. అదే మీ చరిత్ర!"

బుద్ధిస్టు చరిత్రను తెరమీద ప్రొజెక్టు చెయ్యడం మొదలు పెట్టాడు అనంతం. విశ్వంలోకి చెదిరిపోయిన చారిత్రక దృశ్యాలని వెతికి పట్టుకొని, క్రమపద్ధతిలోకి కూర్చి ప్రదర్శించే యత్నంలో అభివృద్ధి చెందింది. దాని వల్ల తెరమీద సినిమాలా బౌద్ధ చరిత్రని ప్రదర్శించడం సాధ్యమైంది.

బుద్ధుడు మహాపరినిర్వాణం చెందగానే, ఆయన భౌతిక కాయాన్ని దహనం చేశారు.

బ్రాహ్మణ శిష్యుడు ద్రోణుడు బుద్ధుని దంతాలూ, అస్థికలూ, ధాతువులు అన్నిటినీ ఒక్క చోట పోగుచేశాడు. అక్కడ గుమిగూడిన తెగల పెద్దలు ఆ ధాతువులు తమకి కావాలంటూ ఎగబడ్డారు. ఒకరాజు

కత్తి దూశాడు. మిగిలిన వాళ్ళు ఆయుధాలు పైకెత్తారు.

~~బుద్ధ శిష్యు~~డు బుద్ధుని ప్రియ శిష్యుడు ద్రోణుడు ~~[illegible]~~ వారి మధ్య నిలబడ్డాడు "ఆగండి శాంతించండి.. నేను ~~బుద్ధుని~~ ~~ప్రియ~~ బుద్ధభగవానుని శిష్యుడు ద్రోణుడిని. ~~[illegible]~~ బుద్ధుని జ్ఞానం కంటె, అస్తికలపైనే మమత ఎందుకు మీకు! ఆయన చివరి సారిగా ఇచ్చిన సందేశాన్ని నేను మీకు వివరిస్తాను శ్రద్ధగా వినండి. ఆత్మ అనేది లేనే లేదు."

రాజు కోపోద్రిక్తుడయ్యాడు "వెర్రి బాపడా! ఆత్మ ఉంటే నేమిటి, లేకపోతే నేమిటి! అస్తికలు ఉన్నాయి, దంతాలు ఉన్నాయి. బుద్ధుని దంతాలు వెలుగ్గా మెరుస్తున్నాయి. మహాత్ముల దంతాలు రత్నాలకన్నా విలువైనవి. అవి చాలు నాకు. ~~ఆ~~ పిచ్చి బోధలు కావు."

తర్వాత బౌద్ధ చరిత్రకి సంబంధించిన వృత్తాంతాన్ని కదిలాయి. ~~దంతాలు~~

బుద్ధుని దంతాలూ అస్థికల కోసం యుద్ధాలూ!...
అస్థికలకీ దంతాలకీ స్తూపాలూ, బుద్ధ దంతం
వుంచే రాజ్యాలన్నీ నిలుస్తుందన్న నమ్మకాలూ.

అనంతం అన్నడు "చూశావు కదా
ఇదీ మీ చరిత్ర. ఈ చరిత్ర నుంచి దేవరగట్టులా
తల పగల గొట్టుకోవడం తప్ప ఏమి చేతనవుతుంది
మీరు స్మార్ట్ ఫోన్లలో నేలన పైకి స్మార్ట్‌గా
కనబడుతూ వచ్చారు. యంత్రాల తెలివిని
మీ తెలివిగా భ్రమపడ్డారు. ఈ రహస్యం తెలిస్తే
మిమ్మల్ని మేము ఎందుకు క్షమించాలి! మీ
మానవజాతే పెద్ద వైరస్.

— o —